# ఘనంగా ఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ -2025

- సిమ్మింగ్ క్రీడను మరింత ప్రోత్సహిస్తాం
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి



**విశ్వంభర, హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న క్రీడా ప్రోత్సాహక విధానాలతో రాష్ట్రంలోని క్రీడా ప్రాంగణాలన్నీ కళకళలాడుతున్నాయని తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. ఆదివారం గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన ఫిట్ ఫార్ములా స్విమ్మింగ్ ఛాంపియన్ షిప్ 2025 కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేసారు. ఈ సందర్భంగా శివసేనరెడ్డి మాట్లాడుతూ, రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడారంగానికి ఇస్తున్న అధిక ప్రాధాన్యతో క్రీడా కార్యక్రమాలతో క్రీడా మైదానాలన్నీ కళకళలాడుతున్నాయని తెలిపారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ వివిధ క్రీడా సంఘాలు వివిధ ప్రవేట్ సంస్థలు నిర్వహించే క్రీడా కార్యక్రమాలకు సంపూర్ణంగా సహకరిస్తుందని దీనివల్ల వివిధ క్రీడా పోటీలతో తెలంగాణలో మంచి క్రీడా వాతావరణం నెలకొందని ఆయన వివరించారు.ప్రతి ఒక్కరికి జీవితంలో అవసరమైన స్విమ్మింగ్ క్రీడను నిర్వాహకులు కుమార్ వినోద్ తదితరులు పాల్గొన్నారు ఫ్రీ స్టయిల్ బ్లాక్ స్ట్రోక్, బటర్ఫ్లై, బటర్ఫ్లై స్టైల్ 50 మీటర్స్ విభాగాలు జరిగిన ఈ పోటీల్లో దాదాపు 200 మంది స్విమ్మర్లు పాల్గొన్నారు.అండర్ 8 బాలికల విభాగంలో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా అవ్య, బాలుర విభాగంలో కోల్ల తారక్ నిలిచారు.అండర్ 10 బాలికల విభాగంలో బన్సాల్ బాలుర విభాగంలో సిద్ధార్థ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా స్థానం దక్కించుకున్నారు.అండర్ 12 బాలికల విభాగంలో క్రిష బాలుర విభాగంలో కేతన్ నిశ్చింతన్ లు స్థానం సంపాదించారు.అండర్ 14 బాలికల విభాగంలో కొంగర సింధూర, బాలుర విభాగంలో అర్జున్ కస్వానా లు స్థానం దక్కించుకున్నారు. అండర్ 16 బాలికల విభాగంలో రితిక బాలుర విభాగంలో సోహన్ లు నిలువగా అండర్ 18 బాలుర విజేతగా సోహన్ విజయం దక్కించుకున్నారు.వీరందరికీ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డి బహుమతులు అందజేశారు.

## ఆలయానికి పెరుగుతున్న భక్తుల రాక



**విశ్వంభర, భద్రాచలం :** దక్షిణాయోధ్యగా ఖ్యాతిగాంచిన భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి భక్తుల రాక సంవత్సరం నుండి సంవత్సరం వరకూ గణనీయంగా పెరుగుతోంది. 2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మే నెలలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 2,88,103గా నమోదైంది. ఇది 2024 ఆర్థిక సంవత్సరం మే నెలలో నమోదైన 2,48,214 మందితో పోలిస్తే 39,889 మంది అధికం కావడం గమనార్హం. ఆలయ ఈవో లు, అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం - అభివృద్ధి పనులు, సేవా విధానాల్లో సాంకేతిక వినియోగం, భక్తుల కోసం అందుబాటులోకి వచ్చిన డిజిటల్ సౌకర్యాలు – ఇవన్నీ కలిసి భక్తుల సమృద్ధి రాకకు కారణమయ్యాయని తెలిపారు. ప్రతినిత్యం నిర్వహించే అభిషేకాలు, కళ్యాణోత్సవాలు, ప్రసాద విక్రయాలు మరియు ఉచిత అన్నదానం తోపాటు పండుగ వేళల్లో నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలకూ దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు.భక్తుల విశ్వాసం, దేవస్థాన పరిపాలనలో నాణ్యత, సాంకేతికత వినియోగం — ఇవన్నీ కలిసి భద్రాచలం ఆలయాన్ని భక్తుల సమూహానికి మరింత దగ్గర చేసింది. 2024-25 సంవత్సరానికిగాను ఈ ఆలయ దర్శనాల సంఖ్య గతం కంటే మరింత రికార్డు స్థాయిలో ఉండే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

## ఈనెల 30 వరకు రేషన్ బియ్యం పంపిణీ

**విశ్వంభర, మహబూబాబాద్ :** రేషన్ కార్డుదారులకు తెలియజేయునది ఏమనగా జూన్ మాసంలో మూడు నెలలకు సంబంధించి (జూన్, జులై, ఆగస్టు) రేషన్ బియ్యం సరఫరా చేయుటకు ప్రభుత్వం ఆదేశించడం జరిగింది. కావున రేషన్ కార్డు దారులకు జూన్ మాసంలో మూడు నెలల రేషన్ బియ్యం ఇవ్వబడును. జూన్, జూలై, ఆగస్టు, మూడు నెలల రేషన్ బియ్యం జూన్ 30వ తేదీ వరకు ఇవ్వబడును కావున రేషన్ కార్డుదారులు గమనించగలరని సంబంధిత సివిల్ సప్లై అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.15వ తేదీ వరకు మాత్రమే రేషన్ బియ్యం ఇవ్వబడును అనే తప్పుడు వార్త ప్రచారం జరుగుతుంది. అట్టి వార్త అవాస్తవం అన్నారు. జూన్ 30 వరకు రేషన్ బియ్యం ఇవ్వడం జరుగుతుందన్నారు.

## నూతన వదువరులకు శుభాకాంక్షలు




**విశ్వంభర, హనుమకొండ :** నేషనల్ హ్యూమన్ రైట్స్ చిల్డ్రన్ అండ్ ఉమెన్స్ ఎంపవర్మెంట్ ఆర్గనైజేషన్ జాతీయ ఫౌండర్ మరియు చైర్మన్ మహమ్మద్ మొయినుద్దీన్ ఎన్ ఎచ్చ్ ఆర్సీ అండ్ డబ్ల్యూ ఈఓ జాతీయ కోశాధికారి విలాసాగరం త్రివిక్రమ్ గౌడ్ కుమార్తె తెజశ్వని కార్తీక్ ల వివహ కార్యక్రమం వరంగల్ లోని సిటీ ప్యాలెస్ పంక్షన్ హల్ లో నిర్వహించగ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొని వదువరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో జాతీయ చైర్మన్ తోపాటు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి ఆదేర్ల రాధా గోవిందు హన్మకొండ జీల్లా అద్యక్షులు విన్నకోట గోవర్ధన్ డి.వేణు తిరుపతి కళ్యాణ్ ప్రసాద్ సంద్య రాణి వైస్ ప్రెసిడెంట్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వాధించారు.

## 27 ఏళ్ల అపూర్వ విద్యార్థుల సమ్మేళనం



**విశ్వంభర, త్రిపురారం :** త్రిపురారం మండల పరిధిలోని నీలాయి గూడెం జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 27 సంవత్సరాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. 1993 _ 98 సంవత్సరం బ్యాచ్ విద్యార్థులు చాలా సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకొని తమ ఆనాటి మధుర స్మృతులను తీపి మధురానుభూతులను గుర్తుచేసుకొని ఒకరినొకరు పలకరించుకోవడంలో ఆనాటి విద్యార్థులు తమ అనుభవాలను తమ జీవితంలో సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వపు ప్రధానోపాధ్యాయులు నారాయణ ఉపాధ్యాయులు రవి, సుబ్రహ్మణ్యం, కలిమెల నాగయ్య, సాగర్ రావు, జానీమీయ, సూర్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.పూర్వ విద్యార్థుల బృందాల్లో రామలింగమ్మ, హేమలత, సైదమ్మ, లక్ష్మి, మాధవి, శోభా, పార్వతమ్మ, బి శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవి, శివ, ఆర్. శ్రీనివాస్, గోపాల్, రమేష్, శంకర్ పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సును సద్వినియోగం చేసుకోవాలి



**విశ్వంభర, మర్పల్లి :** భూ భారతి సదస్సు లో భూ సమస్యల ను ఉన్న రైతుల దరఖాస్తులు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడెం రాములు యాదవ్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ .. మర్పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం(09052025) నాడు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 వరకు అధికారులు ప్రజల నుండి భూ సమస్యల పరిష్కారానికై దరఖాస్తులు తీసుకుంటారని తెలిపారు. సదాబైనమా, పట్టా లేకపోవడం, పేరు తప్పు పడటం, విస్తీర్ణం తక్కువ చూపడం, వారసత్వా భూ సమస్య, సర్వే నెంబర్ మిస్సింగ్, తదితర సమస్యల పై తెల్ల కాగితం మీద రాసి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు. ప్రజలు కార్యాలయ ల చుట్టూ తిరగొద్దని ఉద్దేశంతో రెవెన్యూ అధికారుల ను గ్రామాల కు పంపిస్తుందని అన్నారు. ధరణి చట్టం ద్వారా అనేక మంది రైతులు ఎంఆర్వో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేసారని గుర్తుచేశారు.

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మండల బిఆర్ఎస్ నాయకులు

**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలం, శోబనాద్రి పురం గ్రామానికి చెందిన అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు ముక్కామల దుర్గయ్య యాదవ్ కూతురి వివాహ నిశ్చితార్థ వేడుకలో మాజీ మార్కెట్ డైరెక్టర్ కంబంపాటి శ్రీను, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు పోషబోయిన మల్లేషం, బొక్క మాధవ రెడ్డి, ముక్కామల సత్తయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.



## ప్రైవేటు విద్యాసంస్థల దోపిడి నియంత్రించాలి



**వి శ్వంభర, మహబూబాబాద్:** ప్రైవేట్ విద్యా సంస్థలలో మనకోట జిల్లా వ్యాప్తంగా ఫీజుల దోపిడీని నియంత్రించాలని ప్రగతి పిడిఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల గౌతం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నేడు జిల్లా కేంద్రంలోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యాలయం లో సంఘం ఉపాధ్యక్షులు బానోతు నందీశ్వర్ అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద , మధ్య తరగతి సామాన్య తల్లిదండ్రులను వివిధ ప్రైవేట్ , విద్యా సంస్థలు రకరకాల పేర్లతో ఇష్టానుసారంగా ఫీజుల వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టటానికి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఫీజుల నియంత్రణ జీవోలను అమలు చేయటానికి ప్రత్యేక యంత్రాంగాన్ని యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న దృష్ట్యా ప్రభుత్వ విద్యాసంస్థలలో కనీసం మౌలిక వసతులను కల్పించడంపై దృష్టి పెట్టాలని అన్నారు. సరిపడ బోధన, బోధనేర సిబ్బందిని నియమించాలని, విద్యార్థుల సంఖ్య కనుగుణంగా తరగతి గదులు నిర్మించాలని,సరిపడా పాఠ్యపుస్తకాలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలలో చదువుతున్న పేద సామాన్య మధ్యతరగతి దళిత గిరిజన బడుగు బలహీన వర్గాల పిల్లలకు సరైన సౌకర్యాలు కల్పించకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని గౌతం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడీఎస్యు జిల్లా నాయకులు రవీందర్, రామ్, చరణ్,నరేందర్,రవి, కిషోర్ మహేష్ ఓంకార్ సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## తునికి నల్ల పోచమ్మను దర్శించుకున్న న్యాయమూర్తి



**విశ్వంభర, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం జిల్లాలో ప్రసిద్ధిగాంచిన తునికి గ్రామ శివారులో వెలసిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని ఆదివారం మేడ్చల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి అర్జున్, ఎన్ఐఏ అధికారి విశాల్ గౌతమ్ లు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి విచ్చేసిన న్యాయమూర్తి అర్జున్, ఎన్ఐఏ అధికారి విశాల్ గౌతమ్ లను దేవాలయ ఈ.ఓ. రంగా రావు, అర్చకులు పూర్ణ ఖుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. ఆలయ పూజారులు శివప్ప,రాజేష్ లు ఆలయంలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందజేశారు. ఈ సందర్భంగా అతిథులను ఆలయ ఈవో రంగారావు, తునికి గ్రామ పెద్దలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. న్యాయమూర్తి అర్జున్, ఎన్.ఐ.ఏ.ఆఫీసర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ... అమ్మవారి దేవస్థానాన్ని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుని కోరుకుంటూ, ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేవస్థానానికి చెందిన చరిత్రను, ఆచారాలను, ఆలయ ఈఓ రంగారావులను న్యాయమూర్తి అడిగి తెలుసుకున్నారు. దేవస్థానం సమీపంలో సంప్రదాయబద్ధంగా కొనసాగుతున్న ఆచారాలను తిలకించి సంతోషం వ్యక్తం చేశారు. అత్యంత ప్రతిష్ఠాత్మకమైన దేవస్థానాన్ని సందర్శించుకోవడం సంతోషం వ్యక్తం చేస్తూ, దేవస్థాన నిర్వహణకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎస్ఐ రంజిత్ కుమార్ రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి, కోర్టు కానిస్టేబుల్ దిలీప్, మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ సాయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ కృష్ణయ్య బీసీ వ్యతిరేక వైఖరిని ఖండిస్తున్నాం

**విశ్వంభర, మహబూబ్నగర్ :** పెద్ద ధన్వాడ ఇథనాల్ కంపెనీ రద్దు ఆందోళనలో అనేక మంది ప్రజలపై కంపెనీ యజమానులు ప్రైవేటు గుండాలచే దాడి చేయిస్తే ఆ దాడిలో గాయపడిన బాధితులవైపు నిలబడకుండా కంపెనీ యజమానులకు వత్తాసు పలకడంతో ఆర్ కృష్ణయ్య అసలు రంగు బయట పడింది.దీనితో ఆయన ఇన్ని రోజులు వేసుకున్న బీసి ముసుగు ఆకాస్త కూడా తొలిగిపోయింది.రేపు రేపు ఆ కంపెనీ వల్ల బాధితులుగా మారబోయేది పెద్ద ధన్వాడ గ్రామ మెజార్టీ బీసిలే,పేద బీసిలు ఏమైతే నాకెందుకు బలిసిన బీసి వైపు ఉంటే ఇంకాస్త లాభాలు దండుకోవచ్చనే దురుద్దేశమే లేకపోతే ఆర్.కృష్ణయ్య ఇలాంటి చౌకబారు ప్రకటన ఇవ్వరు.ఒక్క బలిసిన బీసీ వ్యాపారి కోసం మెజార్టీ బీసీల జీవితాలు నాశనం చేయాలనే వైఖరి తీసుకోవడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. చిత్తనూరు ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాటంలో బీసీ రైతులు, నాయకులపై దాడి చేసి జైల్లో నిర్బంధించి చిత్రహింసలపాలు చేసినప్పుడు ఆయనకు బీసీలు గుర్తుకు రాలేదా? లేదా ఒక బీసీ నాయకునిగా బడా రెడ్డి పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా బాధిత బీసీల తరపున కనీసం మాట్లాడాలనే ఆలోచన ఆయనకు లేకపోయిందా? లేదా బీసీ కార్డుతో ఏం మాట్లాడినా చెల్లుతుంది అనే ధీమాతో మాట్లాడుతున్నారా?.'ఒట్టి మాటలు కట్టిపెట్టి గట్టిమేలు తలపెట్టవోయ్' అని గురజాడ అన్నట్లు పెద్ద ధన్వాడ పరిసర గ్రామాల ప్రజల మేలుకోసం పాటుపడమని కోరుతున్నాం.

రాష్ట్రవ్యాప్తంగా కాలుష్యకారక ఇథనాల్ పరిశ్రమలకు వ్యతిరేకంగా మెజార్టీ బీసీ ప్రజలు పోరాడుతుంటే వారి పోరాటాలకు కనీస మద్దతు ఇవ్వని ఆయన ఇప్పుడు బీసీ నాయకుడిగా బయలుదేరడం సిగ్గుమాలిన చర్య అవుతుంది తప్ప వేరేకాదు.గతంలో చిత్తనూరు(నారాయణపేట జిల్లా), స్థంభంపల్లి(జగిత్యాల జిల్లా),దిలావర్ పూర్(నిర్మల్ జిల్లా),గుగ్గిళ్ల(సిద్దిపేట జిల్లా), రావిపహడ్(సూర్యాపేట జిల్లా) పరిసర గ్రామాల ప్రజల బాటలో నేడు పెద్ద ధన్వాడ(గద్వాల జిల్లా) పరిసర గ్రామాల ప్రజలు ఇథనాల్ కంపెనీలకు వ్యతిరేకంగా చేస్తున్న పోరాటాలు ఆయన కంటికి కనబడలేదా? లేక బిజెపి పార్టీ రాజ్యసభ ఎం.పిగా కేంద్ర ప్రభుత్వ ఇథనాల్ ఈ20 పాలసీని సమర్తిస్తున్నారా,బీసీల పేరుతో ఈ దాగుడు మూతలు ఇప్పటికైనా కట్టిపెడితే బీసీలకు మేలు జరుగుతుంది. సమస్త సహజ వనరులన్నింటినీ కొల్లగొడుతూ మెజార్టీ ప్రజల జీవనోపాధి అయిన వ్యవసాయం ను దెబ్బదీసి విపరీతమైన కాలుష్యాన్ని వెదజల్లే ఇథనాల్ కంపనీలా! ప్రజల బతుకును మెరుగు పరిచేది? ఎంతమాత్రం కాదు.వేళ్ల మీద లెక్కబెట్టే పిడికెడు మంది పెట్టుబడిదారుల కోసం మొత్తం ప్రజల బ్రతుకులను బుగ్గి చేస్తామంటే బుద్ధిజీవులు అనుకున్నవారెవరూ చూస్తూ ఊరుకోరు. ప్రజల తరపున ప్రజా పోరాటాల వైపు తప్పకుండా నిలబడుతారు.మీలాంటి ప్రజా వ్యతిరేకుల బండారం బయట పెడతారు. పెద్ద ధన్వాడ పరిసర గ్రామాల ప్రజల ఇథనాల్ వ్యతిరేక పోరాటానికి కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి నుండి మద్దతు,సంఘీభావం తెలుపుతున్నాం.బాధిత ప్రజలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తున్నాం.బాధిత గ్రామాల ప్రజలపై విధించిన పోలీస్ నిర్బంధాన్ని వెంటనే నిలిపివేయాలని కోరుతున్నాం.

## ప్రైవేటు పాఠశాలలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలు ముద్దు




**విశ్వంభర, మాడుగుల:** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మాడుగుల మండల కేంద్రంలో ఇంటింటి సర్వేలో పాల్గొని చదువుతున్న విద్యార్థుల వివరాలు చదువుకు దూరంగా ఉన్నటువంటి విద్యార్థులు వివరాలు సేకరించడం జరిగింది ప్రైవేట్ పాఠశాలలు వద్దు గవర్నమెంట్ పాఠశాలల ముద్దు డబ్బులు ఎందుకు దండగ ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అనేటువంటి నినాదంతో ప్రతి ఇంటిని కూడా సందర్శిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులను చైతన్యం చేయడం జరిగింది ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో సకల సదుపాయాలు కల్పిస్తున్నటువంటి పాఠశాలలో సమగ్రమైన విద్యాభివృద్ధి ప్రభుత్వ పాఠశాలలో లభిస్తుంది అని చెప్పి మాడుగుల ఉన్నత పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ఈ కార్యక్రమంలో గత మూడు రోజుల నుండి దిగ్విజయం చేయడం బడిబాట కార్యక్రమంలో జరుగుతూ ఉంది ప్రతి ఇంటిలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి మాడుగుల ఉన్నత పాఠశాలలో చదివిన అనేకమంది విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్న విషయం కూడా తెలియచేయడం జరిగింది ఈ సంవత్సరం ఎస్ఎస్సి ఫలితాలలో టాపర్స్ గా ఎం విజయలక్ష్మి అంకిత అక్షిత మౌనిక దీపిక 500 మార్కులు పొందిన విద్యార్థులు మాడుగుల ఉన్నత పాఠశాలకు సంబంధించినటువంటి విద్యార్థులు 93 శాతంతో విద్యార్థులు మంచి ప్రగతి తో విద్యాభివృద్ధి జరిగిన విషయం తల్లిదండ్రులకు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ సర్ ఉపాధ్యాయులు దేవయ్య గారు లక్ష్మి హేమలత లేఖ కిరణ్ సుధాకర్ రమేష్ రవీందర్ అజయ్ రాథోడ్ శశిరేఖ పాఠశాలకు సంబంధించిన విద్యార్థులు జయశంకర్ బడిబాట అవగాహన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## చౌక ధరల దుకాణాన్ని పరిశీలించిన కలెక్టర్ రాహుల్ రాజ్



**విశ్వంభర, మెదక్ ప్రతినిధి :** ప్రజా పంపిణీ వ్యవస్థ కింద రేషన్ కార్డుదారులకు ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. ఆదివారం జిల్లాలోని రామాయణపేట మండలం అక్కన్నపేటలోని చౌక ధరల రైస్ దుకాణాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించి బియ్యం నాణ్యతను, ఈపాస్ డివైస్ లో కొత్తగా వచ్చిన సాఫ్ట్ వేర్ పని విధానాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు. ప్రజాపంపిణీ లో ఇబ్బందులు తలెత్తకుండా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారుల తదితరులు పాల్గొన్నారు.

## ధ్వజస్తంభ విమాన శిఖర ప్రతిష్ట మహోత్సవం



**విశ్వంభర, ఘట్కేసర్ :** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ చౌదరిగూడ లో నూతన శ్రీ లక్ష్మీ గణపతి స్వామి దేవాలయంలో సతీ సమేత నవగ్రహాల కీర్తి ధ్వజస్తంభ విమాన శిఖర ప్రతిష్టా మహోత్సవం లో మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవ రెడ్డి, ,బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, జావీద్ ఖాన్, ఆదివారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదాలు తీసుకున్నారు ఈ కార్యక్రమంలో చౌదరిగూడ మాజీ సర్పంచ్ బైరు రాములు రమాదేవి ఘట్కేసర్ బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్ స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## హరీశ్‌రావుకు అవినీతి భయం



**విశ్వంభర, సిద్దిపేట :** పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో చేసిన అవినీతి బయటపడుతుండటంతో కేసీఆర్, హరీశ్‌రావులకు భయం పట్టుకుందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ నాయకులకు వణుకు మొదలైందని ఎద్దేవా చేశారు. ఈటల రాజేందర్, హరీశ్‌రావుల చీకటి భేటీపై ప్రజలకు క్లారిటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హరీశ్‌రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో ఒరిగిందేమీ లేదని.. మామ అల్లుడితో పాటు అవినీతికి పాల్పడ్డ వారందరూ జైలుకు వెళ్లక తప్పదన్నారు. రాబోయే రోజుల్లో బీఆర్ఎస్ ఖాళీ కావడం ఖాయమని చెప్పారు. సమావేశంలో సిద్దిపేట పట్టణ కార్యదర్శి గ్యాదరి మధు, యువజన పట్టణ అధ్యక్షుడు గయాజుద్దీన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు సలీం, నజ్జు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుతో జీవితాన్ని చిత్తు చేసుకోవద్దు




**విశ్వంభర, సిద్దిపేట :** మత్తు పదార్థాలతో జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సీపీ అనురాధ యువతకు సూచించారు. డ్రగ్స్‌ను తరిమికొడదాం.. యువతని కాపాడుకుందామని ఆదివారం నాడొక ప్రకటనలో జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లా వ్యాప్తంగా అనుమానాస్పద ప్రదేశాల్లో నార్కోటిక్, స్నిఫర్ డాగ్ స్క్వాడ్ బృందాలు స్థానిక పోలీస్ అధికారులతో కలిసి విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మత్తుకు బానిసై బంగారు భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దని సూచించారు. ప్రతీ విద్యార్థి చదువుపై దృష్టి సారించి ఉద్యోగ ఉపాధి అవకాశాలు పొందాలని చెప్పారు. డ్రగ్స్ సరఫరా, విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రగ్స్ వాడకంతో ఆరోగ్యంతోపాటు ఆర్థికంగా నష్టాలొస్తాయని తెలిపారు. జ్ఞాపక శక్తి కోల్పోవడం, డిప్రెషన్, లివర్, కిడ్నీ ఫెయిల్యూర్, కంటి సమస్యలు వచ్చే ప్రమాదముందని చెప్పారు. సామాజిక సంబంధాలకు దూరమవుతారని.. మానసిక, శారీరక ఒత్తిడి అధికమై ఆత్మహత్య ఆలోచనలకు గురవుతారని తెలిపారు. డ్రగ్స్ వ్యసనపరులకు జిల్లా కేంద్రంలోని ఎడిక్షన్ సెంటర్‌లో కౌన్సిలింగ్ నిర్వహించి చికిత్స అందిస్తామని చెప్పారు సీపీ అనురాధ.

## ఘనంగా రేణుక ఎల్లమ్మ కల్యాణమహోత్సవం




**విశ్వంభర. నార్కెట్ పల్లి :** మండలంలోని మాదాయడవెల్లి గ్రామం లో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నార్కట్పల్లి మండలం మాజీ జెడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య యాదవ్,ముద్రబోయిన మల్లేష్, మట్టపల్లి నాగరాజు, ముక్కెర మహేష్, మిర్యాల వెంకన్న,మత్స్యగిరి,లింగాల నవీన్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**విశ్వంభర, కోదాడ :** అనంతగిరి మండల పరిధిలోని వాయిలసింగవరం గ్రామం లోఈ రోజున జరిగిన బుడిగె వెంకటేశ్వర్లు చినపద్మ ల ఏకైక కుమారుడు శ్రీకాంత్ శిరీషల వివాహ వేడుకలలో సామాజిక కార్యకర్త కొల్లు సుబ్బారావు, గ్రామ పంచాయితీ బిల్ కలెక్టర్ టి. విజయ్, లు పాల్గొని నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని ఆశీర్వదించడం జరిగింది.